ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ:01.07.2025 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో మొట్టమొదటి మహాయోగి గురు గోరఖ్‌నాథ్ ఆయుష్ విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ప్రారంభిస్తారు.
2. భారత్ -10 సంవత్సరాల డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని పూర్తి చేసుకుంది.
3. పెంచిన రైల్వే ప్రాథమిక ఛార్జీలు ఈ రోజు నుండి అమలవుతాయి.
4. తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా పాశమైలారం వద్ద జరిగిన ఫార్మాస్యూటికల్ కర్మాగారం పేలుడులో మరణించిన వారి సంఖ్య 35కి పెరిగింది. ముఖ్యమంత్రి ఘటన స్థలాన్ని సందర్శించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఈ రోజు పరామర్శించారు.

---------------------

## PRESIDENT GORAKHPUR VISIT

ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో మొట్టమొదటి మహాయోగి గురు గోరఖ్‌నాథ్ ఆయుష్ విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హాజరవుతారు. ఈ విశ్వవిద్యాలయం ఆయుర్వేదం, యునాని, హోమియోపతితో సహ సాంప్రదాయ వైద్య విధానాలలో విద్య, చికిత్స రెండింటికీ ముఖ్యమైన కేంద్రంగా ఉంటుంది. ఔషధ మొక్కల వాణిజ్య సాగును ప్రోత్సహిస్తుంది. 52 ఎకరాలలో విస్తరించి ఉన్న ఈ విశ్వవిద్యాలయాన్ని 267 కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్‌తో అభివృద్ధి చేశారు. విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవం తర్వాత, రాష్ట్రపతి గోరఖ్‌నాథ్ ఆలయాన్ని కూడా సందర్శిస్తారు. సోన్‌బర్సాలోని మహాయోగి

గోరఖ్‌నాథ్ విశ్వవిద్యాలయంలోని ఆరోగ్యధామ్ క్యాంపస్‌లో అకడమిక్ బ్లాక్, ఆడిటోరియం, పంచకర్మ కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు బాలికల హాస్టల్‌కు కూడా ద్రౌపది ముర్ము శంకుస్థాపన చేస్తారు.

**NSD**

--------------------------

**REV. MEA-PM-VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనకై రేపు బయలుదేరి వెళతారు. ఘనా, ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాలలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా మొదట ఘనాలో రేపు , ఎల్లుండి పర్యటిస్తారని విదేశాంగ ప్రతినిధి దమ్ము రవి చెప్పారు. ఘనా పర్యటన తొలి ద్వైపాక్షిక పర్యటన అవుతుందని, ఘనా అధ్యక్షుడితో ప్రధానమంత్రి చర్చలు జరుపుతారని తెలిపారు. ఆర్థిక, ఇంధన, రక్షణ, అభివృద్ధి సహకార భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి మరిన్ని మార్గాలను వారు చర్చిస్తారని దమ్ము రవి అన్నారు.

**BYTE DAMMU RAVI**

కాగా 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ఈ నెల 6, 7వ తేదీల్లో రియోడి జనీరోలో జరుగుతుందని దమ్ము రవి తెలిపారు. ఈ సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి అనేక ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. అనంతరం మోదీ బ్రెసిలియాకు వెళతారు. అక్కడ వాణిజ్యం, రక్షణ, ఇంధనం, అంతరిక్షం, సాంకేతికత, వ్యవసాయం, ఆరోగ్యం ప్రజల మధ్య సంబంధాలతో సహ్ పరస్పరం ఆసక్తి ఉన్న రంగాలలో రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తృతం చేయడంపై ఆ దేశ అధ్యక్షుడు – లూలాతో - నరేంద్ర మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఆ తర్వాత నరేంద్ర మోదీ ఈ నెల 9న నమీబియాలో పర్యటిస్తారు.

**NSD**

--------------------------

## DIGITAL INDIA

భారత్ -10 సంవత్సరాల డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని పూర్తి చేసుకుంది. 2015లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ కార్యక్రమం, పాలనను మెరుగుపరచడానికి, ప్రజల రోజువారీ జీవితాన్ని సులభతరం చేయడానికి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ... భారత్ ను డిజిటల్‌గా సాధికారత పొందిన, సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చే ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమం ప్రారంభమైందని అన్నారు. 140 కోట్ల మంది భారతీయుల సమిష్టి సంకల్పంతో భారత్ - డిజిటల్ చెల్లింపులలో చెప్పుకోదగిన పురోగతి సాధించిందని ప్రధాన మంత్రి అన్నారు. ఈ డిజిటల్ పరివర్తన నుండి ఆరోగ్యం, విద్య వంటి రంగాలు గణనీయమైన ప్రయోజనాలను పొందాయని కూడా మోదీ చెప్పారు.

**NSD**

--------------------------

**BREAK....**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**---------------------**

## JAISHANKAR- INTERVIEW

గత 25 సంవత్సరాలుగా భారత్-అమెరికా దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు చాలా పటిష్ట పడ్డాయని విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ చెప్పారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ... ఆర్థిక, సాంకేతికత, విద్య, ఇంధనం, భద్రత రంగాల్లో నిర్మాణాత్మక అంశాల కారణంగా ఇరు దేశాల మధ్య సంబంధాలు పటిష్టపడ్డాయని అన్నారు. ద్వైపాక్షిక సంబంధాలలో సవాళ్లు అనివార్యమని, వాటిని పరిష్కరించి సానుకూల దిశలో కొనసాగించే సామర్థ్యం ఇరు పక్షాలకు ఉండాలని జైశంకర్ పేర్కొన్నారు.

----------- బైట్ జైశంకర్ ---------

**NSD**

---------------------------

## PM - DOCTORS AND CA DAY

ఈరోజు డాక్టర్స్ డే, చార్టర్డ్ అకౌంటెంట్స్ డేను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా వైద్యులు, చార్టర్డ్ అకౌంటెంట్లందరికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. తన సందేశంలో మోదీ... వైద్యులు ఆరోగ్యానికి, మానవత్వానికి నిజమైన రక్షకులు అని అన్నారు. దేశ ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో వారి సహకారం అసాధారణమైనదని అన్నారు. పరిపాలనలో పద్దుల పారదర్శకతను ప్రోత్సహించడం ద్వారా చార్టర్డ్ అకౌంటెంట్లు ఆరోగ్యకరమైన ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తారని, కార్పొరేషన్ సంస్థలు విజయవంతం కావడంలో వారి పాత్ర అద్వితీయమని మోదీ అన్నారు. ఈ ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమైన మన్ కీ బాత్ ప్రసంగంలో వైద్యులు, చార్టర్డ్ అకౌంటెంట్లు ఇద్దరూ సమాజానికి మూలస్థంభాలని, వారు ప్రజల జీవితాలు మెరుగుపరుచుకోవడంలో సహాయపడతారని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

---------------------------

## RAILWAY FARE

ప్యాసింజర్ రైలు సేవల ప్రాథమిక ఛార్జీలను రైల్వే మంత్రిత్వ శాఖ ఈ రోజు నుండి హేతుబద్ధీకరించింది. నాన్-ఏసీ మెయిల్, ఎక్స్ ప్రెస్ రైళ్లకు కిలోమీటరుకు ఒక పైసా, ఏసీ తరగతులకు కిలోమీటరుకు రెండు పైసలు రైలు ఛార్జీలు స్వల్పంగా పెరుగుతాయి. సబర్బన్ సింగిల్ జర్నీ ఛార్జీలు, నెలవారీ సీజన్ టిక్కెట్లలో ఎటువంటి పెరుగుదల ఉండదని మంత్రిత్వ శాఖ తెలిపింది. రిజర్వేషన్ ఫీజులు, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీలు, ఇతర ఛార్జీలు మారవు అని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------

**సంగారెడ్డి-సీఎం**

తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచీ పరిశ్రమలో ప్రమాద ప్రమాద ఘటనపై నిపుణులతో సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటి నుంచి అన్ని పరిశ్రమల్లో తనిఖీలు చేపట్టి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఘటనా స్థలాన్ని మంత్రులు వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి ఈ ఉదయం పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య ప్రమాదాన్ని, సహాయక చర్యలను ముఖ్యమంత్రికి వివరించారు. ప్రమాదం జరిగి 24 గంటలు అయినా పరిశ్రమ యజమాన్యం ఇప్పటివరకు సంఘటన స్థలానికి రాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శమని ముఖ్యమంత్రి అన్నారు. మ్రుతుల కుటుంబాలకు తక్షణ సాయంగా ఒక లక్ష రూపాయలు, గాయపడిన వారికి 50 వేల రూపాయలు ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. కాగా, నిన్న ఉదయం పరిశ్రమలో పేలుడు సంభవించిన ఘటనలో ఇప్పటి వరకు 35 మంది మృతి చెందారు. వీరిలో 11 మంది మ్రుత దేహాలను గుర్తించగా.. 24 మంది మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. మరో 34 మంది క్షతగాత్రులు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

**DESK**

--------------------------------

**SITHARAMAN- FINANCING**

మూలధనాన్ని సడలించడానికి, ఉత్పాదకతను పెంచడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, సాంకేతిక దృఢత్వాన్ని ప్రవేశపెట్టడానికి ప్రైవేట్ పెట్టుబడులు ఒక ఉత్ప్రేరక శక్తిగా ఉన్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇవన్నీ సమ్మిళిత, స్థిరమైన ఆర్థిక వృద్ధికి చాలా అవసరమని తెలిపారు. స్పెయిన్‌లోని సెవిల్లెలో ఐక్యరాజ్యసమితి నిర్వహించిన అంతర్జాతీయ అభివృద్ధి కోసం ఫైనాన్సింగ్ కాన్ఫరెన్స్ అనే సంస్థ 4వ సమావేశంలో ఆర్థిక మంత్రి ప్రసంగిస్తూ ఈ విషయం తెలిపారు.

**NSD**

---------------------------

**Digital India**

India is celebrating 10 years of the Digital India programme. Launched by Prime Minister Narendra Modi in 2015,the initiative aimed to use technology to improve governance and make everyday life easier for all citizens.

In a social media post, Prime Minister Narendra Modi said that today is a historic day as the nation marks a decade of Digital India. He said the programme began as an effort to transform India into a digitally empowered and technologically advanced society. A decade later, the country stands witness to a journey that has touched countless lives and ushered in a new era of empowerment.

The Prime Minister said India has made great strides in digital payments, powered by the collective resolve of 140 crore Indians.

He also noted that sectors like health and education have seen significant benefits from this digital transformation.

**RAJADURAI** **MP-I**

**01.07.2025**

**PM - DOCTORS AND CA DAY**

The nation is celebrating Doctors' Day and Chartered Accountants' Day today, honouring the contribution of two important professions.

Prime Minister Narendra Modi greeted all hardworking doctors and

chartered accountants on the occasion.In a social media post, the Prime Minister said that doctors are the true protectors of health and pillars of humanity.He added that their contribution to strengthening India’s healthcare infrastructure is truly exceptional.

In another post, Mr. Modi said that by promoting compliance and transparency, chartered accountants contribute to a healthy economy.He said their role in nurturing successful corporations is also outstanding.

In his Mann Ki Baat on Akashvani this Sunday, the Prime Minister said both doctors and chartered accountants are pillars of society who help make our lives better.
(**Byte - Narendra Modi)**

**<><>DIPENDRA/AKSHIT/1031**

**RAJADURAI DP-II 01.07.2025**

**REV:JAISHANKAR-INTERVIEW**

External Affairs Minister Dr Jaishankar has hailed the relationship between India and the US, particularly over the course of 25 years, noting that the two countries have enjoyed strong and "very positive" ties under the last five US Presidents. Dr. Jaishankar, who is currently on a visit to the US, noted that the trend line of India-US ties over the past 25 years has been "very strong" due to structural factors that work in favour of the relationship with, economics, technology, education, security, and energy acting as "drivers of the relationship.

The External Affairs Minister said both the countries are in the middle of a very intricate trade negotiation and expressed hope that India and the US will reach a successful conclusion to the trade negotiations.

Dr Jaishankar noted that challenges are an inevitable part of complex bilateral relationships ,but the two sides should have the ability to address them and maintain that trend in a positive direction.

( **BYTE- https://x.com/i/broadcasts/1OdKrDWwmBYJX** )

**PRESIDENT GORAKHPUR VISIT**

President Droupadi Murmu will formally inaugurate the Uttar Pradesh’s first Mahayogi Guru Gorakhnath AYUSH University in Gorakhpur today in the presence of the Governor Anandiben Patel and Chief Minister Yogi Adityanath. Here is a report…

**V/C- OM AWASTHI**

***On the second day of the President's visit to Uttar Pradesh, the state's first AYUSH University, named after Mahayogi Guru Gorakhnath, will be inaugurated in Gorakhpur. It will be an important center for both education and treatment in traditional systems of medicine, including Ayurveda, Unani and Homeopathy. More than an academic institution, the university will open new avenues of employment and promote commercial cultivation of medicinal plants in the region. The foundation stone of this university was laid on August 28, 2021 by the then President Ram Nath Kovind. Spread over 52 acres, the university has been developed with a sanctioned budget of more than Rs 267 crore. After inauguration of the university, the President will also visit the Gorakhnath temple. Apart from that, President Murmu will inaugurate the academic block, auditorium, and Panchkarma Center and lay the foundation stone of the girl's hostel at the Arogyadham campus of Mahayogi Gorakhnath University in Sonbarsa. Tight security arrangements have been made in Gorakhpur in view of the president's visit.Om Awasthi, Akashvani News, Lucknow***

**REV. MEA-PM-VISIT**

Prime Minister Narendra Modi will embark on a five-nation visit to Ghana, Trinidad and Tobago, Argentina, Brazil, and Namibia beginning Wednesday. Addressing a special media briefing in New Delhi, Secretary, Economic Relations in the External Affairs Ministry, Dammu Ravi said, the Prime Minister will undertake a visit to Ghana from 2nd to 3rd of next month on the first leg of his five-nation tour. He said, this will be his first ever bilateral visit to Ghana and the Prime Minister will hold talks with the President of Ghana. He said, both the nations will review the strong

bilateral partnership and discuss further avenues to enhance economic, energy, and defence collaboration, and development cooperation partnership.

**(S/B- Dammu Ravi)**

On Prime Minister Narendra Modi's upcoming visit to Brazil, Mr. Ravi said, the 17th BRICS Summit will be held on 6th to 7th July in Rio de Janeiro. He said, the theme of the Rio Summit is Strengthening Global South Cooperation for Inclusive and Sustainable Governance. During the Summit, Mr. Modi will exchange views on key global issues including reform of global governance, peace and security, strengthening multilateralism, responsible use of artificial intelligence, climate action, global health, economic and financial matters. He is also likely to hold several bilateral meetings on the sidelines of the Summit. Mr. Modi will travel to Brasilia where he will hold bilateral discussions with President Lula on the broadening of the Strategic Partnership between the two countries in areas of mutual interest, including trade, defence, energy, space, technology, agriculture, health and people to people linkages.

**(S/B- Dammu Ravi)**

On Prime Minister Narendra Modi's upcoming visit to Namibia, Mr. Ravi said, Mr. Modi will visit Namibia on 9th July and this is an important visit to deepen bilateral economic relations. He said, both the countries share a very strong relationship. In the second leg of his visit, Mr. Modi will pay an official visit to Trinidad and Tobago from 3rd to 4th July. During the visit, Mr. Modi will hold talks with the President of Trinidad and Tobago Christine Carla Kangaloo, and Prime Minister Kamla Persad-Bissessar. The Prime Minister is also expected to address a Joint Session of the Parliament of Trinidad and Tobago.

**SJ** **NP-1**

**01/07/2025**

**RAILWAY FARE**

Ministry of Railways has rationalised the basic fare of passenger train services to be effective from today. The train fares will be increased marginally for non-AC Mail and Express trains by one paisa per kilometer and for AC classes by two paisa per kilometer. The Ministry has said that there will be no increase in suburban single journey fares and monthly season tickets. The Ministry said that reservation fees, superfast

surcharges and other charges will remain unchanged. It highlighted that the move is aimed at streamlining fare structures and enhancing financial sustainability of passenger services. More from our correspondent:

**[ VC - ADARSH / DUBBING ]**

***The passenger fare for second class travel will remain unchanged upto 500 kilometers and for distances beyond that, there is an increase by half a paisa per kilometer. Passengers will now have to pay five rupees more for distances ranging from 501 to 1500 kilometers, 10 rupees extra for distances between 1501 to 2500 kilometers and 15 rupees extra for distances between 2501 and 3000 kilometers. The passengers for ordinary sleeper class and first class will also have to pay half a paisa more per kilometer. This fare revision also applies to premier and special train services such as Rajdhani, Shatabdi, Duronto, Vande Bharat and Tejas. The revised fares will come in effect for tickets booked on or after 1st of July, while tickets issued before this date will remain valid at the existing fare without any fare adjustment. With Anand Kumar, Adarsh for Akashvani News, Delhi.***

**<><> ANAND/ADARSH/2235**